చుకొని నన్నుఁ బోషించుచుండెను. అతఁడు భార్యావియోగ దుఃఖముచేతఁ గొంత కృంగిపోయినాఁడు. వార్ధకముచేత రె క్కలెగురుటకుపయోగింపవయ్యె. ముక్కుకొనయుఁ బాటవ ము తగ్గిపోయినది. చంచుపుటముతో నితరపక్షులగూళ్లనుండి పడిపోవునవరియెన్నులనుండి యెన్నెన్నో బియ్యపుగింజలు దీసి కొనియు, చిలుకలు తిన్నపుడు క్రిందఁ బడిపోయినపండ్లముక్క లు పట్టుకొనియు, దూరముగాఁబోవుట కోపికలేక యున్నను త్రిమ్మి తెచ్చి నా కాహారముగాఁ బెట్టుచుండెడిది. పాపము! నేను తినఁగామిగిలినది తాను తిని బ్రతుకుచుండెను.

ఒకనాఁడు ప్రభాతమున చిలుకలన్నియు మేఁతకుఁ బోయినవి. పక్షిపిల్లలు గూళ్లలోఁ బరుండియుండుటచే వృక్ష ము నిశ్శబ్దముగా శూన్యమగుదానివలె నుండెను. నాతండ్రి యు నేనును అందే యుంటిమి. నాతెక్కలకు బల మప్పటికి రాలేదు. అంతలో ఆకస్మికముగాఁ బెద్దకోలాహలధ్వని వినఁ బడినది. భయపడి పాఱిపోవుచున్నగజములఘీంకారములు, గజపోతములచీత్కారములు, గుహాలలో నిద్రనుండి మేల్కను వసించినసింహములగర్జితములు, ఇటునటు బరుగిడువనవరాహ ములఘుర్ఘురధ్వనులు, చెవరి పై కెగిరిపోవుపక్షులతెక్కలటప టపకమనుచప్పుడులు, వనమంతయు మహాకోలాహలముగాఁ జేసినవి. అప్రతిధ్వని యంతకును నిస్వనము విసియున్నదాన్ని ను గాను గాని భయముచే వడవడవణఁకుచుఁ దండ్రి తెక్కల

లుండఁగా. అతఁడు స్నానమునకుఁ బోవుచున్నవాఁడు నన్నుఁ జూచి జాలి పడి దగ్గఱనున్న ఋషికుమారునితో నిట్లనియెను. "పాపము! ఈ చిలుకపిల్లను జూచితివా? దీని కింకను ఱెక్కలు రాలేదు. ఎగురలేదు. చెట్టుపైనుండి జాఱిపడియుండును. లేదా యేదేని గ్రద్దనోటనుండి జాఱిపడియుండును. కొన ప్రాణముతో నున్నది. కన్నులు మూసికొని మాటిమాటికి నిట్టూర్పు విడుచుచున్నది. కొరగిలఁబడుచున్నది. ఱెక్క విప్పఁజాలకున్నది మెడ నిలఁబెట్టలేకున్నది. పాపము దీని ప్రాణములు పోకుండఁగనే దీనిని బట్టుకొని వచ్చి నీళ్ళదగ్గఱ దింపు" అని చెప్పి నీటిదరికి నన్నుఁ జేర్పించెను. అంత ఆమునికుమారుఁడు దనకమండలువు లొకచోట నుంచి నన్ను స్వయముగాఁ బట్టుకొన నేను నోరు తెఱచితిని. ఆదయాళువు ప్రేలిఁ నీటిబొట్లు నానోట వైచెను. నే నానీటి బిందువులు త్రాగి కొంచెము సేదదేరుట చూచి తీరమున ములఁకనమ్మిట్ట తామరయాకుపైని నన్నుంచి స్నానము చేసి మరలి వెళ్లునపుడు నన్నుఁ జేతఁ బట్టుకొని తపోవనమునకుఁ బోయెను.

అచట రక్తాశోకవృక్షముక్రింద నన్నుంచి హారీతుఁడు జపము చేయుచున్నతనతండ్రికి నమస్కరించి సమీపమున నున్నకుశాసనమునఁ గూర్చుండెను.

అక్కడ నున్నమునులు నన్నుఁ జూచి "హారీతా! ఈ ఱెక్కస దొరకినది నీకు?" అని యడుగ నతఁ డిట్లనియెను.

మిచ్చినట్లు గ్రుక్క త్రిప్పుచుఁ దివ్యదృష్టితో రాజకుమారునిఁ జూచి కుడికాలి గిట్టతో నేలపై ధూళి యెగురఁగొట్టుచు ముక్కుపుటరంధ్రములతో ఘుర్ఘురధ్వని చేసి సకిలించెను.

అది దానియనుమతి యని నిశ్చయించి యాతఁ డెక్కెను. ఎక్కి ద్వారము దాఁటి వచ్చునప్పటికి అశ్వసైన్యగజసైన్యములతో నితరరాజకుమారు లాతని దర్శనము చేసి నమ్రతతో నమస్కారములు చేసిరి. రాజపుత్రుఁ డుచితరీతిని వారిని గౌరవించెను.

ఆతని వెంట నరియొక యశ్వము పయి వైశంపాయనుఁడు వచ్చుచుండెను. వందిమాగధులు స్తోత్రపాఠములు చేయుచుండిరి. రాజకుమారుఁ డాపరివారముతో నగరాభిముఖుఁడై వెడలెను. చంద్రాపీడుఁడు విద్యాపరిపూర్ణుఁడును నవయౌవనపూర్ణుఁడును నయి వచ్చుచున్నాఁ డని యాతనిఁ జూడ వేడుకతోఁ బురజనులు ఎల్లవారలు వచ్చి వీధులలో నిలఁబడిరి.

జనసమ్మర్దముతో నొకరిమీఁద నొకరు పడుచు ఒక్కరి నొకరు తప్పించుకొనఁ ద్రోసికొనుచు రాజకుమారునిఁ జూచి యానందించుచుండిరి. వృద్ధస్త్రీలు పుష్పమిశ్రము లగు లాజలు రాజపుత్రునిపైఁ జల్లిరి.

ఆతఁడు రాజద్వారము దగ్గఱకు వచ్చి గుఱ్ఱము దిగి వైశంపాయనుని చేయి పట్టుకొని లోపలికిఁ గొని రాజగృహమునకుఁ బోయి బాహ్యసభామంటపమునఁ గూర్చుండియున్న రా

జనము తెచ్చియుంచిన ప్రీతివసుఁడయిన వైశంపాయనుఁడు గూ
గ్రహించెను. తల్లి కుమారుని చిరకాలమునకుఁ దనివితీర నాలింగన
ము చేసికొనుచు, లలాటము, వక్షస్థలము, భుజాగ్రములు, హ
స్తతలములు తన చేతితో స్పృశించుచు "వత్సా! మీతండ్రి కఠి
నహృదయుఁడు. అతిసుకుమారశరీరుఁడ వగుచున్న నింత కాల
ము కఠినశిక్షలో నుంచినాఁడు. గురుశిక్ష నెట్లు సహించితివి.
కదలుటకును మెదలుటకును వీలు లేకుండఁగ గురువులనిర్బంధమున
నెట్లు కాలము గడపితివి. పోనిమ్ము. కుమారా! ఎట్లో సహించి
తివి కావుననే సమస్తవిద్యలలోను సంపూర్ణుఁడ వైతివి. విద్యా
వ్రతుఁడవగు నిను జూచితిని. ఇంక ననుకూలకాంతాన్వితుఁ
డవగు నిన్నుఁ జూడఁ గోరికగలదు." అనఁ గొంచెము సిగ్గుతోఁ
జిఱునవ్వునవ్వి తలవంచుకొనఁ దల్లి పుత్రుని ముఖమెత్తి యొక
ముద్దుపెట్టుకొనెను.

కొంచెముసేపటనుండి తల్లిసేవ గైకొని యంతః
పురము లక్ష్మియుఁ జూచి వారల నానందింపఁ జేసి ద్వారము
నొద్దనున్న యింద్రాయుధాశ్వము నెక్కి వైశంపాయనుఁడు
తన వెంటరాఁగా పరివారజనముతో శుకనాసునింటి కరిగెను.

రాజగృహమువలె నున్న మంత్రిగృహమునకుఁ
బోయి ద్వారముననే యింద్రాయుధము దిగి తాను నేక రాజవ
ద్యులవమనాహ్వరములు గైకొని శుకనాసునకు నమస్కార
ము చేసెను. రాజనన్గంతియు కలఁబడెను. శుకనాసుఁడు

తొందరతో లేచి ముందునకు వచ్చి రాజకుమారు నాలింగనముచేసికొని రత్నాసనముపయిని కూర్చుండఁబెట్టి యత్నించినను నాతఁడు కూర్చుండక నేలపైఁ గూర్చుండెను. శుకనాసుఁడు వైశంపాయనుని గౌఁగిలించుకొని యంతట రాజకుమారుని ప్రక్కను కూర్చుండెను. శుకనాసుఁడుఁ దక్క మిగిలిన వారందఱును తమపీఠములు వదలి నేలమీఁదనే కూర్చుండిరి. శుకనాసుఁడు సంతోషాతిశయముతో "చన్ద్రాపీడ! నేఁడుగదా మీతండ్రి జన్మము సఫలమయినది. పాపమున్నను నీవంటివాఁడు పుత్రుఁడగునా! మీతండ్రితోఁ గలసి నీవు భారము వహింపుము. భూదేవికి పుణ్యఫలములు పట్టుపడ లేకున్న నీవంటివాఁడు రాజగుట సంభవించునా" యని సుతించి మునుపటిరీతిని కుసుమాంగరాగాభరణాదులతో సత్కరించెను.

చంద్రాపీడుఁ డాతనియొద్ద సెలవుపుచ్చుకొని శుకనాసునియంతఃపురమున కరిగి మనోరమను జూచి యామెయాదరాశీర్వాదములు వడసి మరల నింద్రాయుధ మెక్కి రాజకుమారుఁ డుండుటకు నేర్పఱచిన భవనమునఁ బ్రవేశించి రాజవర్గముతో వచ్చుటనే మజ్జనభోజనాదికార్యములు నిర్వర్తించుకొనెను. తాను బరుండుటకేర్పడినచోటనే యింద్రాయుధమును గట్టనేర్పఱిచెను. ఆదినమంతయు నట్టియుత్సవములతోఁ గడచినది. అంత సూర్యాస్తమయ మయ్యె. రాజకుమారుఁడు మరల రాజగృహమునకుఁ బోయి జనకులదర్శనము చేసికొంచెముసే

స్లనియొను. భర్తృదారికా! నాఁ డక్కడఁ గనఁబడినఋషికుమారులలో నీకుఁ బుష్పమంజరియిచ్చినయాతఁడు, రెండవవానికిఁ గనఁబడకుండఁగా నాయొద్దకు వచ్చి నిన్నుగురించి ఆకన్యక యెవరు? ఆమెపే రేమి? ఎక్కడకుఁ బోవుచున్నది? అని యడుగ "చంద్రాంశమునఁ బుట్టినగౌరియనునప్సరసయందు గంధర్వరాజగు హంసునివలన జన్మించినకన్యక. మహాశ్వేత యని పేరు. ఆమె హేమకూటమునకుఁ బోవుచున్నది." అని చెప్పితిని.

నామాటలు విని యాతఁడు ఏదియో యాలోచించుచు క్షణమాత్ర మూరకుండి నన్ను బతిమాలునట్లు బాలికా! కల్యాణి! నీవు నామెయు నొకరీతిగానే యుందురు. సఖులుగదా. నాదొకప్రార్థన యున్నది. చేసిపెట్టెదవా? అని యడుగ నేను వినయముతో "మీ రంతఁగాఁ జెప్పవలయునా? తమసెలవుప్రకారము చేసెదను." అని చెప్పఁగా నాతఁడొక పత్రిక యిచ్చి యది యాకన్యక యొంటరిగానున్నపుడే యీయవలయునని అనఁ దానికి నే నంగీకరించి తెచ్చితిని. అని తాంబూలకరండములోనుండి తీసి యొకపల్లవపత్రిక నిచ్చెను. అది చేతఁ బుచ్చుకొని యందు వ్రాసియున్నపద్యము చదివితిని. అది యెట్లంటే—

"ఒలితబిససితమహాక్షీరలతను జూచి
లోభపెట్టుచు నాకను లోనుచేసి

మానసోద్భవ మీవతిమాత్రదూర
మంచఁబోలెను గొనిపోయి తెంచదమాన."

అది మరలమరలఁ జదివితిని. రెండవసారి కామహానుభావుని దర్శనము చేసినతరలికజన్మము ధన్య మని మెచ్చితిని. తరలికా! చెప్పుచెప్పు. ఆతఁడు దర్శనము చేసితివి. ఏమని యడిగెను? ఎంతసేపు కలసిమాటలాడితివి. అని మరలమరల నడుగుచు నాకు చెప్పినదే మరలఁ జెప్పుచుండ నాదరముతో వినుచు నుంటిని.

అంతలో ఛత్రగ్రాహిణి వచ్చి "భర్తృదారికా! ఆ ఋషికుమారులలో నొకఁడు వచ్చి ద్వారమున నుండి అమ్మగారు నడుగుటకై వచ్చినా నని చెప్పుచున్నాఁ డన నేను మునికుమారుఁ డన్నమాట వినినప్పుడే ఆతఁడే వచ్చినాఁ డని యనుకొని కంచుకిని వెంటనే తీసికొనిరమ్మని పంప నా తఁడట్లు తీసికొనిరాఁగా, కపింజలుఁడను నాతనిమిత్రుఁడు వచ్చుచుండెను. ఆతనిముఖము చూచి ఏదో విచారము నొందుచు న్నట్లు గ్రహించితిని. లేచి నమస్కరించి స్వయముగా పీఠము వైచి యాతఁడు వల దన్నను నిర్బంధపెట్టి యాతనిపాదములు గడిగి నాచీరకొంగుతోఁ దుడిచి యాతనిదగ్గరఁగాఁ గూర్చుంటిని. అతఁ డేదో చెప్పఁదలఁచి యుండి నాసమీపమునఁ గూర్చుండినతరలికవైపు చూచెను. నే నాతని భావము గ్రహించి "అయ్యా! మీరు చెప్పవచ్చును: సంకోచింప నక్కఱ లేదు.

సహోటికిఁ గొనిపొండు అని యాజ్ఞాపించెను.

చంద్రాపీడుఁడు లేచి నమస్కారపూర్వకముగా వారి నెలవు పుచ్చుకొని దేవీ! పరిజనముతో పాటు స్మర్తవ్యుఁడను. అని బయలుదేరి అచ్ఛోదసరస్సీరమున కరిగెను.

అంతకుఁ బూర్వమే యాతఁడు విడిచిపెట్టినపరివారమంతయు ఇంద్రాయుధాశ్వమునడుగులజాడను బట్టి యచ్ఛోదసరస్సీరమునకువచ్చి శిబిరము నేర్పరచికొనియుండె. రాజకుమారుఁడా పరివారము చూచి తనతోడవచ్చిన గంధర్వులను వెనుకకుఁ బంపివచ్చి స్కంధావారజనము నమస్కరింపఁ దానుండఁదగినశిబిరములోనికిఁ బోయెను. అతఁడు మహానందాశ్చర్యములతో రాజలోకము నాదరించి నెలవిచ్చి పడి వైశంపాయనునితోను పత్రలేఖతోను, కాదంబరీమహాశ్వేతాదులపరిసంగములు చెప్పుచుండెను. కాదంబరిని జూచినటువంటి నాతనికి రాజ్యలక్ష్మియందు నిరసనము గలిగినదని కాఁబోలు. అదృష్టియే లేదు. కాదంబరిని దలఁచుచుండఁగనే రాత్రియంతయుఁ గడచినది.

మఱునాఁడు కేయూరకుఁడు రాఁగాఁ జంద్రాపీడుఁడతని నాదరించి కేయూరకా! కాదంబరీమహాశ్వేతలకు క్షేమమా అని యడుగ క్షేమము. దేవరయుల్లమునకు విశేషక్షేమము. కాదంబరి నమస్కారపూర్వముగా బంపించిన దివ్యాభరణము లివిగో. కైకొనుము. మహాశ్వేత పంపినసందేశము చిత్తగింపుము.

“నేను జనకులకుఁ జెప్పుచుండఁగ, వానియందీర్ష్యాప నము పొందకుండఁగఁ బోవుదునా? అది శ్రేయస్కరము గాదు. భావిశ్రేయస్సుమాట యటుండనిమ్ము. నేను గనఁబడకున్నచో నాతండ్రి నన్ను వెదకుటకు బహువిధముల ప్రజలందఱు నాతని బాధించుదురు. ఒకవేళ నాతండ్రికి నాపయిఁ గోపమువచ్చి ప్రేమానుబంధము ద్రెంపుకొని యూరకుండు ననుకొనెదము. మదేకపుత్రుఁడగు నన్ను తల్లి యూరకుండనిచ్చునా? తుదకు వారు నన్నుఁ బట్టుకొనక మానరు. అప్పుడు వారి మొగము లే మొగముపెట్టికొని చూతును. వారి కంత తాపము గలిగించిన పాపాత్ముఁడ ననుకొనుగదా. పోనీ, చెప్పియే పోవుదమన్న నేమని చెప్పఁగలను — గంధర్వరాజకన్యకపయి నాకనురాగము పుట్టినదందునా? ఆమెను జూచి బ్రతుకఁజాలనందునా? ఆమె సందేశ మంపించినదందునా? కేయూరకుఁడు కూరమ్మని చెప్పవచ్చినాఁ డందునా. ఎట్టె! ఏ యుపాయము సరిగాఁ గనఁబడదు. ఏమైన వంకపెట్టి పోవుదునన్న నేమియు గనఁబడదు. ఏవియు దోఁచుటలేదు. ఇప్పుడు సంకటస్థితిలో నాకేమి చెప్పు మిత్రుఁడగు వైశంపాయనుఁడు దగ్గఱలేఁడాయెను. ఇట్టి లంపటమున నేమి చేయుదును.” అని తలపోయుచుండెను.

మఱునాఁడు వైశంపాయనుఁడు వచ్చుచున్నాఁడను వార్త తెలిసి, సంతసించి కేయూరకునితోఁ జెప్పుమని పంపెను. కార్యసిద్ధి అయినట్లే. అతనుఁ బ్రాణమును నిలుపుము ...

ఆ వాక్యామృతము చెవులఁ బడఁ బునర్జీవితుఁడను యాతురతతో ఏమి! వైశంపాయనుఁడు జీవించియుండెనా? ఎక్కడ నున్నాఁడు? పరశక్తి నుండి యేయరణ్యమునకైనఁ బోయెనా? వాని నిచ్చటికి యేల తీసికొనిరాలేరు అని యడుగ వారిట్లు చెప్పఁదొడఁగిరి

దేవా! సావకాశముగాఁ జెప్పెదము. దేవర బయలుదేఱినపుడు స్కంధావారాధికారిగా వైశంపాయనుని నియోగించితిరిగదా. ప్రయాణభేరి మ్రోఁగించి యందఱును సన్నద్ధులయి యుండ వైశంపాయనుఁడు వచ్చి "అచ్ఛోదసరస్సు పుణ్యతీర్థమని పురాణప్రసిద్ధి. అక్కడకుఁ బోయి యందు స్నానము చేసి పోవుదము." అని కాలినడకనే బయలుదేఱి నందఱము నట్లే వెళ్లితిమి. అతఁడు లతామండపాలయాభోగమును జూచి మిగుల నానందించుచు నెప్పుడో చూచినదియో జ్ఞప్తికి వచ్చినట్లు స్మరించుచు, చిరకాలము నివసించిన ప్రదేశము విడిచి దూరదేశము పోయి, మరల వచ్చి పూర్వనివాసస్థలము చూచినవానివలెను, చిరకాలమునుండి దూరమైయున్న సోదరునిఁ గలసికొనినవానిఁ బోలెను మనమున నేమియో తలఁచికొనుచుండెను. రసికహృదయములు మనోహరపదార్థము గనఁబడినపుడు తదాసక్తములగుట సహజము. అందును కౌతూహలపూర్ణములగు [illegible] వయస్సు. ఇది సౌందర్యమాతని మనము నాకర్షించెనని యనుకొంటిమి.

పడిపోయినరత్నమును వెదకువానివలె మూలమూలల

ముగా వచ్చుదుఃఖము నాఁపుకొని అమ్మా! అచ్ఛోదసరస్తీరమునఁ జూచితిమి. మిగిలినవృత్తాంత మంతయుఁ ద్వారికుఁడు చెప్పు నని యూరకుండిరి.

ఆమె వారిముఖరీతి చూచి పుత్రునకు కష్ట మేదియో జరిగియుండు నని తలఁచి అయ్యో! మీముఖములే చెప్పుచున్నవి. ఇతఁడు చెప్పవలసిన దేమున్నది. అయి హా! వత్సా! జగదేకచంద్రా! చంద్రాపీడా! విలంబము చేయక వైశంపాయనుని వెంటఁబెట్టుకొని వచ్చెదనంటివే? ఇట్టిమోసము చేసితివా? ఎట్టిపాపపుమాట చెవులఁ బడునో యను భయమున నాహృదయము త్వరపడు నడుగ నోర్వకున్నది. ఇంక నడుగుట కేమున్నది పుత్రా! యని మూర్ఛనొందెను.

ఆ వార్త విని రాజును మంత్రియును అవంతీమాతృకాలయమునకు వెళ్ళిరి. రాజు విలాసవతిని స్పృశించి „దేవీ! వత్సవిషయమున నన్యరీతిగా జరిగియుండదని మనము తలఁపము. అజ్ఞానులవలె నింతదుఃఖ మొందనేల? ఎప్పుడేమి కలిసివచ్చును. విధిని దప్పింప నెవరితరము? పుత్రోత్సవముఁ జూచితిమి. పెరిగి, పెద్దవాఁడయి విద్యాబుద్ధులు నేర్చి, యువరాజపట్టము నొంది, దిగ్విజయము చేసి వచ్చుట చూచి సంతసించితిమి. ఇంకఁ గోడలితోఁ గాపురము చేయుచుండఁగాఁ జూచి సంతసించి రాజ్యభారము వానిపై నుంచి తపోవనమునకుఁ బోవఁదలఁచుచుంటిమి. అది ప్రాప్తము లేదుగాఁబోలు.

దేవా! సంసారము విచిత్రము. కర్మములును అతివిచి త్రములు. వానిఫలితములు నట్లే. అవి మనయుక్తి నావము నకు లొంగవు. వానిలో సత్యము లేకపోలేదు. వేదములు స్మృతు లును పురాణకథలు నటులుండదు. అనేకమంత్రతంత్రము లందును ఎన్నియో మహిమలు మనము ప్రత్యక్షముగా జూ చుచున్నారము. అవి యటులుండ, అయస్కాంతమణి యినుము నాకర్షించుట ప్రత్యక్షముగదా. అందలిసంబంధము స్థూలదృ ష్టికి దెలియునా? సూక్ష్మదృష్టికి దెలియుచున్నది నవిశ్వసనీయము లని యేల తేను. ఇదిగాక స్వానుభవమును జూచుకొందము. దేవికి గర్భధారణమున పూర్వము చంద్రుడామెనోట బ్రవేశించినట్లు దేవరకు స్వప్నము వచ్చెనుగదా. నాకును పుండరీకదర్శన మయినది. శరీరములకు నాశము లేదనుమాట విశ్వసనీయ మేయగును. సకలలోకజీవన కారణమగు నమృతము చంద్రుని యందుగలదు. అతండే వారలం బునరుజ్జీవితులను జేయును. శాపవశమున గంధర్వరాజపుత్రిక నొందాడి మీకుమారుం డు పునర్జీవితుడై కలసినప్పుడు మీకు నమస్కారము చేయు ను నానివలన మాకును మాకు వరములు. లేకున్న నట్టి భాగ్యము మన కెట్లు లభించెను. నైకమార్గములను, అన్నివై దికమార్గములను ధర్మకార్యము లాచరింపుము. ఆపుణ్యము వలన నభీష్టము సంభవించును. సంశయము మేల!

రాజా మాటలు విని ‹‹ శుకనాసా! వైశంపాయనుడు

"వత్సా ! నీవింతుర్రిదు జాబాలియాశ్రమమునకుఁ జేరెదు. వానికి మునియనుగ్రహమునఁ బూర్వజన్మజ్ఞానము గలిగినది. విప్రపుత్రుఁడు గురుభక్తిఁగలఁడు. నేను సంకల్పించిన యాయుర్వృద్ధికరకర్మము పూర్తియగుదాఁక జాబాలి యాశ్రమము విడువవలదని చెప్పుము. ఆతనితల్లి లక్ష్మియు నిచ్చలునేయుండి యాశ్రమముయందు సాహాయ్యము చేయుచున్న దని చెప్పి నా యాశీర్వచనములును వానికిఁ దెలుపుము." అని మాతండ్రి నన్నుఁ బంపెను.

అంత వైశంపాయనుఁడు "మిత్రమా ! నిర్భాగ్యుఁడనగు నా మూలమున నీ శ్వేజన్మ మొందితివి కదా" యన దాని కేమి మాతండ్రి సంకల్పించిన కర్మమున సహాయము చేయుచున్న రమ్మనెను. నేను పోవలయును. నీ వీయాశ్రమము విడిచిపోవలదని చెప్పి వెళ్ళెను.

మా సంభాషణము విన్న హారీతుఁడు మునుపటికంటె నెక్కువ శ్రద్ధతో నను బోషించుచుండెను. నాకు రెక్కలు వచ్చినవి. ఎగురుటకు శక్తి గలిగినది "మహాశ్వేతను విడిచి పెట్టుటెందుకు ?" అనుకొని యుత్తరకుఁ బోవ బయలుదేరి కొంతదూరము మరిగినతర్వాత శక్తి చాలక యొక చెట్టుక్రింద విశ్రమించితిని. మార్గాయాసమున నవశముగా నిద్రపట్టెను. మెలఁకువ వచ్చి చూచునప్పటికి నన్నొకకిరాతుఁడు పట్టుకొని యుండెను. అతఁడు నాపాలిటియముఁ డని నిశ్చయించుకొని

రాజకన్యక కప్పగించుట నాకని యుని నన్నాచ పాల గాళిక కుఁ గొనిపోయి చండాలకన్యక కప్పగింప నామె సంతోషముతో మంచిది అని వానిని మెచ్చుకొని, నన్నం బుచ్చుకొని దీనిం దఁ జేయు వేసి నిమిరి " పుత్రా ! నేఁటికి దొరకితివి. ఇఁక నెక్కడకుఁ బోయెదవు ? అని యొకపంజరమున నుంచెను.

అంత నాలో నేను నాకు స్పష్టముగా మాటలాడఁగలుగుట బంధహేతువైనది గుణము దోషమయ్యెను నాపాండిత్య మిక్కడ జూపితినేని యీకన్య నన్నుఁ జిక్కించుకొని విడువదు గాన మౌన మవలంబించెదను సాధ్యమగునేని నేను వాగింద్రియమునే గాదు సర్వేంద్రియములను గూడ బంధించెదను. మొదట సంద్రియ నిగ్రహము లేకపోవుటచేతనే దివ్యలోకవర్తినగు నాకుఁ గడు కష్టదశ సంప్రాప్తము, అంత చండాలహస్తగమనము సంభవించినది. కావున సర్వేంద్రియనిగ్రహము పూనెదనని నిశ్చయించుకొని నిరశనవ్రత మవలంబించితిని.

చండాలకన్యక నాస్థితి జూచి మఱునాఁడు గూడ జలపానమయినఁ జేయకపోవుటచే మిగుల దుఃఖమునొంది మహాత్మా! పక్షులకు లభ్యమగుపదార్థము లెల్ల సహజము. వానికి భక్ష్యాభక్ష్యవిచారము లేదు. నీవు శాపవశమునఁ బక్షిరూపమునొందిన మహానుభావుఁడవని తోఁచెడిని. పక్షిదేహమున నున్నపుడావిచారమేల ? ఒకవేళ నేను చండాలకన్యక

